జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




## నల్లగొండ

## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

గురువారం 23 ఏప్రిల్ 2026 పేజీలు : 14



2 లో..

**ఘనంగా ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం**

# సింగిల్ యూజ్

# ప్లాస్టిక్ వాడకండి

## ధరిత్రిని (భూమి), ప్రకృతిని కాపాడండి

## "అంతర్జాతీయ మాతృభూమి దినోత్సవం" సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపు



**నల్గొండ ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కారణంగా దరిత్రితోపాటు, ప్రకృతి పెను విపత్తును ఎదుర్కొంటున్నదని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేధించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. "అంతర్జాతీయ మాతృ భూమి" దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జిల్లా యువజన సర్వీసులు, క్రీడల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని కేంద్రీయ విద్యాలయ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించిన సైకిల్ ర్యాలీని కేంద్రీయ విద్యాలయ వద్ద ఆయన జండా ఊపి ప్రారంభించారు. ....మిగతా 2లో

## గుండెపోటుతో వివాహిత మృతి

నిడమానూరు , ఏప్రిల్ 22(ప్రజాజ్యోతి) : మండలంలోని తుమ్మడం గ్రామంలో గుండెపోటుతో వివాహిత మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రెమడల అలివేలు వయసు (47) ఉదయం మొత్తం ఇంటి నిర్మాణ పనులు చేసి రాత్రి నిద్రపోతూ నిద్రలోనే గుండెపోటుతో మరణించినట్లు స్థానికులు నిర్ధారించారు. మృతురాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు యడవెల్లి విక్రమ్ రెడ్డి సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు.ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# హెల్మెట్ ప్రాముఖ్యతపై మీడియా సభ్యులకు అవగాహన కార్యక్రమం..

2




## డిండి లిఫ్ట్

# ఇరిగేషన్‌పై ఈఎల్వి ఫౌండేషన్ పోరుకు సిద్ధం

ఫ్లోరోసిస్ విముక్తికి కృష్ణా సాగునీరే శరణ్యం

మునుగోడు దేవరకొండ ప్రజలకు సాగు నీరు ఇంకెప్పుడిస్తారు

"ఏదుల" వద్ద 436 మీటర్ల ఎత్తు నుంచి డిండి కాలువకు నీటి సరఫరా సంగతి తేల్చాలి..!?

నీటి సరఫరా కాలువలు, నీటి నిలువ చెరువులు ప్రాజెక్టులు పూర్తి చేసేది ఎప్పుడు...!?

సాగునీటి ప్రాజెక్టులపై దశాబ్దాల ప్రభుత్వ అలసత్వాన్ని ప్రశ్నిస్తున్న ఈ ఎల్ వి భాస్కర్

కరపత్రాలతో మునుగోడు దేవరకొండ ప్రజలలో చైతన్యం

12



# ఘనంగా ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం

**ఆలేరు ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మందన పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు పిల్లలమర్రి లావణ్య భాస్కర్ నూతన ఇందిరమ్మ ఇల్లు గ్రామ సర్పంచ్ సిరిమర్తి రేణుక నరసయ్య బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పద్మ శ్రీ శశిరేఖ సుదర్శన్, జిల్లా యూత్ నాయకులు ఉట్కూరు సురేష్, వాళ్ల సభ్యులు శ్రీలత కృష్ణ, అంజయ్య, సాయికుమార్ ,అంజయ్య, రాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకటేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ప్రాముఖ్యతపై మీడియా సభ్యులకు అవగాహన కార్యక్రమం..

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచడంలో మీడియా మిత్రులు ముందుండాలి - జిల్లా ఎస్పి

ప్రాణ భద్రత కోసం హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలి..

ప్రాణ నష్టం తగ్గించడంలో హెల్మెట్ కీలక పాత్ర పోషిస్తుంది..

**నల్గొండ ఏప్రిల్ 22 ( ప్రజా జ్యోతి)**

జిల్లా పోలీస్ కార్యాలయంలో మీడియా సభ్యులకు హెల్మెట్ ప్రాముఖ్యతపై జిల్లా ఎస్పీ ప్రత్యేక అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తమ ప్రాణ భద్రత కోసం హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణ నష్టం తగ్గించడంలో హెల్మెట్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. మీడియా సమాజంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని,హెల్మెట్ వినియోగం గురించి ప్రజలకు సరైన సమాచారం చేరవేసి, ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించే విధంగా అది ఒక అలవాటుగా ఏర్పడలని అన్నారు. ప్రజల లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచడంలో మీడియా మిత్రులు ముందుండాలని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. అనంతరం శాంతలక్ష్మి ఫౌండషన్ కంబాలపల్లి ఉపేందర్, మన్నెం యాదగిరి సహకారంతో రోడ్డు భద్రతను ప్రోత్సహించే భాగంగా జిల్లా ఎస్పీ చేతుల మీదుగా మీడియా సభ్యులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా హెల్మెట్ వినియోగంపై ప్రజల్లో మరింత చైతన్యం పెంపొందుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.




ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్గొండ డిఎస్పీ శివరాం రెడ్డి, ఎస్బి సీఐ రాము,వన్టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య,ఉమెన్ పోలిస్ స్టేషన్ సీఐ కరుణాకర్,ఇతర పోలీస్ అధికారులు మరియు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకండి

## ధరిత్రిని (భూమి), ప్రకృతిని కాపాడండి

## “అంతర్జాతీయ మాతృభూమి దినోత్సవం” సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపు

(మొదటి పేజీ తరువాయి)










అనంతరం విద్యార్థులు, మీడియాను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల ప్రపంచం పెను ప్రమాదంలో చిక్కుకుందని, దీనివల్ల వాతావరణ, జల, భూమి కాలుష్యాలు ఏర్పడుతున్నాయని అన్నారు. మానవ తప్పిదాలు, వివాదాల వల్ల మనుషులతో పాటు, జంతుజాలానికి కూడా ప్రమాదం ఏర్పడిందని అన్నారు. ప్లాస్టిక్ వినియోగం అనంతరం డీకంపోస్టు చేయకపోవడం వల్ల ఇది భూమితోపాటు, ప్రకృతిని నాశనం చేస్తున్నదని, దీని నుండి బయట పడేందుకు ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున మొక్కలు నాటి దరిత్రిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు. మొక్కలు నాటి సంరక్షించడంతో పాటు, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, ఒక వేళ వాడినట్లైతే తిరిగి దానిని వినియోగించడం, రీసైకిల్, చేయడం వంటి వాటిపై దృష్టి సారించాలని, ఈ నినాదం ప్రతి గృహానికి వెళ్లే లా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అప్పుడే మనం భూమిని, ప్రకృతిని కాపాడగలుగుతామని అన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం లో భాగంగా ప్రతి ఒక్కరూ బయటికి, లేదా మార్కెట్ కు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా కాటన్ చేతి సంచులు వాడాలని, ప్లాస్టిక్ వాటర్ బాటిల్ కు బదులు స్టీల్ లేదా మట్టి బాటిల్స్ వాడడం, ప్లాస్టిక్ మెటీరియల్ వాడకుండా చూడాలని, ఈ విషయంపై అన్ని చోట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా అన్నిచోట్ల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం ప్రకృతిని కాపాడే అంశంపై పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలన్నారు.“అంతర్జాతీయ మాతృభూమి దినోత్సవం” సందర్భంగా ప్రతి ఒక్కరు భూమి కి ప్రతిరూపమైన అమ్మను గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ప్రకృతిని కాపాడుకునే ప్రయత్నం చేయాలని, అప్పుడే మనం అనుకున్న అందమైన జీవితాన్ని గడపగలుగుతామన్నరు. డి ఎఫ్ ఓ రాజశేఖర్, జిల్లా యువజన, క్రీడల అభివృద్ధి శాఖ అధికారి మహమ్మద్ అక్బర్ అలీ, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, జిల్లా సైన్స్ అధికారి తదితరులు ఈ సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ర్యాలీకి హాజరైన వారందరి చేత “అంతర్జాతీయ మాతృభూమి దినోత్సవ” ప్రతిజ్ఞను చేయించారు. అంతేకాక అంతర్జాతీయ మాతృభూమి దినోత్సవం పై రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులు విద్యార్థులతో కలిసి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇరువురు నిందితులకు శిక్షలు ఖరారు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 22,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు సంబంధించిన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో ఇరువురు నిందితులకు శిక్షలు ఖరారు చేస్తూ 2 వ,అదనపు జ్యూడిషల్ మేజిస్ట్రేట్ అరుణ్ తేజ్ తీర్పు వెలువడించినట్లు ట్రాఫిక్ ఎస్ఐ చల్లా శ్రీనివాస్ తెలిపారు. ఈ కేసుల్లో పిడుగురాళ్ల కు చెందిన పేర్ల శ్రీను కు 3 రోజుల జైలు శిక్ష, అలాగే వెంకటాద్రిపాలెం కు చెందిన మాలోతు మంగ్యా కు 7 రోజుల జైలు శిక్ష లేదా 10 వేల రూపాయల జరిమానా విధించడం జరిగిందని ట్రాఫిక్ యస్. ఐ. శ్రీనివాస్ తెలిపారు . చిరుమానా చెల్లించకపోవడంతో నిందితులను సబ్ జైలుకు తరలించినట్లు తెలిపారు.




# నూతన దంపతులను ఆశీర్వదించిన ఉప సర్పంచ్ కోర్ర నాగరాజు నాయక్

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 22, ( ప్రజా జ్యోతి):**



కోర్ర తండలో జరిగిన వివాహ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కోర్ర తండ ఉప సర్పంచ్ కోర్ర నాగరాజు నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కోర్ర తండా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోర్ర లక్ష్మీపతి గారి కుమార్తె అశ్రుత -- చిట్టిబాబు గారి వివాహానికి ఆయన ప్రత్యేకంగా హాజరై దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు, ఆహ్వానితులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చింతకుంట్ల మాజీ సర్పంచ్ కోర్ర లాల్ సింగ్ నాయక్, తండా పెద్దలు బాలానాయక్, రాములు నాయక్, అలాగే వార్డ్ సభ్యులు భీమా నాయక్,మోహన్ నాయక్,లిమా నాయక్, రవి నాయక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. గ్రామంలో ఈ వివాహ వేడుకలు సాంప్రదాయబద్ధంగా, ఉత్సాహభరితంగా నిర్వహించబడటంతో తండా వాతావరణం పండుగలా మారింది.

# గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలనే సంకల్పం



మునగాల, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి):

మునగాల మండలం సీతానగరం గ్రామంలో డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో గ్రామస్తులు ముందుకు వచ్చారు. అంబేద్కర్ విగ్రహ స్థాపన కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా యువత చురుకుగా పాల్గొనడం గ్రామస్తుల్లో ఆనందాన్ని కలిగించింది. రాజ్యాంగాన్ని రచించి ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన అంబేద్కర్ సేవలు అపారమని గ్రామస్తులు తెలిపారు. ఆయన ఏ ఒక్క కులం లేదా మతానికి మాత్రమే కాకుండా, దేశంలోని ప్రతి ఒక్కరి హక్కుల కోసం రాజ్యాంగాన్ని రూపొందించారని గుర్తుచేశారు. అలాంటి మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొల్లు ప్రసాద్ రావు, కొల్లు నాగేశ్వరరావు, లెక్కల సుధాకర్, పల్లపు శ్రీనివాస్, పడిశాల నాగరాజు, పుల్లూరి సింహాద్రి, పుల్లూరి శివాజీ, వార్డు మెంబర్ ఉపేందర్, సూరేపల్లి శ్రీకాంత్, పి. ఉపేందర్, వీరయ్య, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# కాలేశ్వరం పై హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ కు చెంప దెబ్బ

తుంగతుర్తి, ఏప్రిల్ 22,(ప్రజా జ్యోతి):

కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను నిలిపివేస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు అని మాజీ ఎంపీపీ గుండగాని కవితా రాములు గౌడ్ అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ....పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక అంతా ట్రాష్.. చెత్త బుట్టలో వేయాల్సిందేనని అన్నారు.కమిషన్ పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష్యాన్ని దెబ్బతీయాలనే రేవంత్ ప్రభుత్వ కుట్రలను హైకోర్టు తిప్పి కొట్టిందని ఎద్దేవా చేశారు.అదేవిధంగా కేసీఆర్ పేరు తుడిచేయాలని దురుద్దేశంతో కాళేశ్వరం కాదు కూలేశ్వరం అని ప్రచారం చేసి



మేడిగడ్డ పిల్లర్ను రిపేర్ చేయకుండా ప్రజలను మభ్య పెట్టారని అన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మరి బిఆర్ఎస్ పార్టీపై చేసే నిరాధారణమైన ఆరోపణలను మానుకోవాలని హెచ్చరించారు.

# జస్టిస్ పిసీ ఘోష్ కమిషన్ పై హైకోర్టు తీర్పుతో న్యాయం గెలిచింది

## కాలేశ్వరం ప్రాజెక్టు లక్ష్యాన్ని దెబ్బ తీయాలనే రేవంత్ ప్రభుత్వ కుట్రలను తిప్పి కొట్టిన హైకోర్టు తీర్పు

## రేవంత్ రెడ్డి తక్షణమే కెసిఆర్ కు క్షమాపణలు చెప్పాలి

## బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్

మునగాల, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్ర వరదప్రదాయిని గా పేరుగాంచిన కాలేశ్వరం ప్రాజెక్టుని నిర్మాణం చేసిన నాటి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆనాటి నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావులపై ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో రకాల కుట్రలు కుతంత్రాలు చేస్తూ అవినీతి ఆరోపణలతో జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ ని నియమించి, కమిషన్ రిపోర్టు సహాయంతో సిబిఐ విచారణకు ఆదేశించి నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి హరీష్ రావులను జైలుకు పంపాలన ఏకైక ఉద్దేశంతో తన అధికారాన్ని ఉపయోగించి రేవంత్ రెడ్డి చేస్తున్న కుట్ర కోణాన్ని నేడు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు న్యాయపరంగా విచారించి పీసీ ఘోష్ కమిషన్ విచారణ నివేదిక ప్రాథమిక సూత్రాలను అనుసరించలేదని, ఈ కమిషన్ నివేదికతో నాటి ప్రభుత్వ పెద్దలపై చర్యలు తీసుకోవడం న్యాయ సూత్రాలకు విరుద్ధమని కావున తక్షణమే పిసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారాలతో ఎలాంటి చర్యలు తీసుకోవడానికి వీలు లేదని ఆదేశాలు ఇవ్వడం హర్షణీయమని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్ అన్నారు, బుధవారం మండల కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పిసీ ఘోష్ కమిషన్ ఎలాంటి నిబంధనలు పాటించలేదని తద్వారా కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా నాటి ముఖ్యమంత్రి కెసిఆర్, భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్వరరావు, మరియు ప్రభుత్వ అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోవడానికి వీలులేదని హైకోర్టు తీర్పునివ్వడంతో కెసిఆర్, హరీష్ రావు పై గత రెండున్నరెండ్లుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపుతో చేస్తున్న కుట్ర కోణాన్ని న్యాయస్థానం పటాపంచలు చేసిందని, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపు రాజకీయాలను పక్కనపెట్టి హుందాగా పరిపాలన చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో వరద ప్రధాయినిగా పేరుగాంచిన కాలేశ్వరం ప్రాజెక్టుపై చేస్తున్న అసత్య ఆరోపణలను వెనక్కు తీసుకొని తక్షణమే ప్రాజెక్టునందు ధ్వంసం అయిన రెండు పిల్లర్లకు మరమతులు నిర్వహించి రాష్ట్ర ప్రజలకు సాగునీళ్లు, తాగునీళ్లు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన హితువు పలికారు, తమపార్టీ అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై, హరీష్ రావు పై కావాలని ప్రస్తుత ప్రభుత్వం రేవంత్ రెడ్డి, మంత్రులు ఎన్ని రకాలుగా దాడి చేసిన చివరికి న్యాయమే గెలిచిందన్నారు, నాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసి లక్షల ఎకరాలకు సాగునీళ్లు, వేలాది గ్రామాలకు తాగునీరు అందించిన కేసీఆర్ హరీష్ రావు అంకుటితో దీక్షతోనే దేశంలోనే వరి ధాన్యం పండించిన ప్రథమ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం రికార్డు సాధించిన విషయాన్ని విస్మరించిన ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజాక్షేత్రంతో పాటు న్యాయస్థానంలో కూడా ఎదురు దెబ్బ తప్ప లేదన్నారు, కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కేసీఆర్ హరీష్ రావు లు పడిన కష్టానికి




మరియు ఓటుకు నోటు కేసు దొంగ రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఆరోపణలపై నేడు
న్యాయస్థానంలో కడిగిన ముత్యంలో కేసీఆర్, హరీష్ రావులు ప్రజాక్షేత్రంలో నిలవడం తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారని ఆయన తెలిపారు, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి తక్షణమే కెసిఆర్ కు హరీష్ రావు లకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు, ఈ సమావేశంలో మునగాల మాజీ పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, లిబిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్ పాల్గొన్నారు.

# ఎస్సీ బాయ్స్ హాస్టల్‌లో తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమం

మునగాల, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి):
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కొక్కిరేనిలోని ఎస్సీ బాయ్స్ హాస్టల్‌లో తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తల్లిదండ్రుల పాదాలను కడిగి, పుష్పాలు సమర్పించి గౌరవం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసరి శ్రీను, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ, విద్యా కమిటీ చైర్మన్ ధనలక్ష్మి, గ్రామ పెద్ద అశోక్, మ్యాట్రన్ చెరుకుపల్లి గీత పాల్గొన్నారు. సుమారు 30 మంది తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారికి భోజన వసతిని కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది



# వడదెబ్బ తో కూలీ మృతి

మిర్యాలగూడ, ఏప్రిల్ 22,( ప్రజాజ్యోతి ):

మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల లక్ష్మయ్య(47) మంగళవారం రాత్రి వడదెబ్బకు గురై చనిపోయినట్టు మృతుడి బంధువులు తెలిపారు. మృతుడు లక్ష్మయ్య గ్రామంలోని తాపి మేస్త్రి వద్ద రోజువారీ కూలి పనులకు వెళు ౼ంటాడని,ఇటీవల ఎండలకు తీవ్ర అస్వస్థకు గురిఆయ్యి మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. ఇంటి యజమాని మృతి చెందడంతో పేద కుటుంబం రోడ్డున పడె పరిస్థితి ఉందని ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకోప్పుల సైదులు అన్నారు.



# ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు నగదు పురస్కారాలు

**నాగార్జునసాగర్,ఏప్రిల్ 22 ప్రజాజ్యోతి**

విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తిని,పోటీ తత్వాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు చేసే చిన్న ప్రయత్నం పెద్ద మార్పునకు నాంది పలుకుతుందని నాగార్జునసాగర్ హిల్ కాలనీ ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు ఆధ్యాపకులు దాసరి శ్రీరాములు నిరూపించారు,బుధవారం హిల్ కాలనీలోని దాసి సుదర్శన్ కళా నిలయంలో విద్యా సాహిత్య సేవా సంస్థ దాసరి సత్తమ్మ సాయులు, ఆధ్వర్యంలో ఈ పురస్కారాల ప్రధానోత్సవం అత్యంత ఘనంగా జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ కవి,నవలా రచయిత బండారు శంకర్, పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులను ఇలా ప్రోత్సహించడం వారి భవిష్యత్తుకు ఎంతో మేలు చేస్తుందని, శ్రీరాములు చొరవ అభినందనీయమని కొనియాడారు.కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ,గత ఏడాదితో పోలిస్తే ఫలితాల్లో గణనీయమైన వృద్ధి సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయుల ను అభినందించారు.గతంలో కేవలం 50 శాతానికే పరిమితమైన తెలుగు ఫలితాలను తన విలక్షణ బోధనా శైలితో ఈ ఏడాది ప్రథమ విద్య సంవత్సరంలో 72 శాతం ద్వితీయ సంవత్సరంలో 88 శాతానికి పెంచి కళాశాలకు గర్వకారణంగా నీకు ఇచ్చారని కొనియాడారు,తాను ఇచ్చిన మాట ప్రకారం,తెలుగు సబ్జెక్టులో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు శ్రీరాములు తన సొంత ఖర్చులతో నగదు బహుమతులను అందజేశారు.కళా నిలయం చైర్మన్ కస్తూరి ప్రభాకర్,స్వతంత్ర బాబు,చేతుల మీదుగా 10 వేల రూపాయల నగదును విద్యార్థులకు పంపిణీ చేశారు





ఇందులో 99 మార్కులు సాధించిన పార్థ 2500,నిత్యశ్రీ 2,500,95 మార్కులు సాధించిన అశ్విత కు 1,500,ద్వితీయ సంవత్సరం 97 మార్కులు సాధించిన జాటావత్ దత్తుకు 2,000,95 మార్కులు సాధించిన మధమతికు 1,500,అందజేశారు ఈ కార్యక్రమంలో మట్టి మనిషి పాండురంగా రావు,రామ్మోహన్ రాజు, మున్నాబాయి,జన విజ్ఞాన వేదిక కొండల్ రెడ్డి మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు,

# కాళేశ్వరం పై తప్పుడు ప్రచారం చేసి అధికారంలోకి వచ్చారు: చిరుమర్తి లింగయ్య

## కేసీఆర్ పథకాలు నిలిచిపోయాయి... కాంగ్రెస్ పై మాజీ ఎమ్మెల్యే విమర్శలు

**నకిరేకల్ ప్రజా జ్యోతి 22:**

నకిరేకల్ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారం చేసి సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలలో ఒక్కటీ ప్రస్తుతం సక్రమంగా అమలు కావడం లేదని, కళ్యాణ లక్ష్మి, ఆసరా పెన్షన్ల వంటి కొత్త లబ్ధిదారులకు ప్రయోజనాలు అందడం లేదని అన్నారు. రెండు సంవత్సరాలుగా కేసీఆర్‌పై విమర్శలు చేయడమే రేవంత్ రెడ్డి పని అయిందని, ఇటీవల కోర్టు తీర్పు ఆయనకు చెంపపెట్టు లాంటిదని పేర్కొన్నారు. గోష్ కమిషన్ నివేదికను కోర్టు పరిగణనలోకి తీసుకోలేదని, కేసీఆర్, హరీష్ రావుకు ఊరట లభించిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును అవహేళన చేయడం సరికాదని, అది రాష్ట్ర రైతులకు నీటి వనరుగా ఉపయోగపడిందని గుర్తు చేశారు. అదేవిధంగా, ప్రాజెక్టు వ్యయంపై అవినీతి ఆరోపణలను నిరాధారమని కొట్టిపారేశారు. రాష్ట్రంలో నిర్మించిన అంబేద్కర్ విగ్రహం, అసెంబ్లీ భవనంపై తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజల్లో అపోహాలు కలిగించేందుకు కాంగ్రెస్ నాయకులు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. త్వరలో జరిగే ఎన్నికల్లో తిరిగి టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని ధీమా వ్యక్తం చేశారు.



# ప్రభుత్వ బడుల్లోనే మన పిల్లలను చదివిద్దాం



**ఆలేరు ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం పెద్దబావి( శాకంపల్లి) గ్రామంలో బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత మాటూర్ ఉపాధ్యాయ బృందం నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో పెద్దబావి గ్రామ సర్పంచ్ వేల్పుల రజిత శ్రీరాములు గారు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా సర్పంచ్ రజిత శ్రీరాములు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నత విద్యావంతులు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని,వీరు నాణ్యమైన విద్యాబోధన అందిస్తారని , బట్టీ పట్టే చదువులు కాకుండా అర్థవంతమైన చదువుచెబుతారని తెలిపారు .అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు,నోటుబుక్కులు , మధ్యాహ్న భోజనం, చదువుతో పాటు ఆటాపాటల్లో నైపుణ్యాలు నేర్పించడం జరుగుతున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని పిలుపునిచ్చారు .ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వీరవెల్లి శ్రీకాంత్ రెడ్డి గారు మాట్లాడుతూ మాటూర్ ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం పదవతరగతి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని , అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యార్థుల స్థాయిని బట్టి బోధన జరుపుతూ ఉత్తమ ఫలితాలు సాధించేలా మా ఉపాధ్యాయ బృందం ఎల్లవేళలా కృషి చేస్తుందని మాటిచ్చారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుగ్యాల లోకేష్ కుమార్,ఇల్లెందుల నరేందర్ ,గ్రామస్తులు ఉపేందర్,జ ోగయ్య,అశోక్ , సురేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మేడే వారోత్సవాలను జయప్రదం చేయండి.

**ఆలేరు, ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి**

కార్మికుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న పని గంటలను చట్టాలను కాలం రాస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మేడే వారోత్సవాలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరు మల్లేశం కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కేంద్రంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మరిగాడి రమేష్ అధ్యక్షతన మండల జనరల్ బాడీ సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కల్లూరు మల్లేశం మాట్లాడుతూ 140 ఏళ్ల క్రితం చికాగో నగరంలో ఎనిమిది గంటల పని దినం కోసం కార్మికులు చేసిన పోరాటం ప్రపంచ కార్మిక వర్గానికి దిక్సూచిగా నిలిచిందని గుర్తు చేశారు ఆనాడు కార్మికులు చిందించిన రక్తం ఫలితంగానే ఎనిమిది గంటల పని విధానం తెలుగు సౌకర్యం కనీస వేతన చట్టాలను ఏర్పడ్డాయని తెలియజే. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటిని నాలుగు కార్పొరేట్ అనుకూల లేబర్ కోడులుగా మార్చడం కార్మిక వర్గానికి పెను ప్రమాదమని మల్లేశం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంగిరాజు మహిళలు తదితరులు పాల్గొన్నారు



# లెనిన్ 156వ జయంతి సందర్భంగా ఘన నివాళులు

**ఆలేరు, ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కార్యాలయంలో ప్రపంచ శ్రామిక పీడిత ప్రజల విముక్తి యోధులు కారల్ మార్క్స్, ఎంగెల్స్ విప్లవ సిద్ధాంతాలను ఆచరణలో పెట్టి మహా విప్లవకారుడిగా నిలిచిన సోవియట్ రష్యా అక్టోబర్ విప్లవ సారధి అమరజీవి కామ్రేడ్ వి.ఐ. లెనిన్ 156వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పిస్తూ. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ, లెనిన్ ఆలోచనలు నేటికీ ఆచరణాత్మకంగా ఉన్నాయని పేర్కొంటూ. బోల్షెవిక్ విప్లవాన్ని విజయవంతంగా నడిపిన లెనిన్ తీరును ప్రతి ఒక్కరూ గుర్తించాల్సిన అవసరం అవసరముండంటూ. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం యువత బాధ్యత అని తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, మండల కార్యవర్గ సభ్యులు కందుల మధు, టౌన్ కార్యదర్శి గొట్టిపాముల శ్రీనివాసరాజు, సహాయ కార్యదర్శి బొడ్డు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ రైతు సంఘం మహాసభలకు బయలుదేరిన సంఘ నాయకులు



**ఆలేరు ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి**

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర 3 వ మహాసభలు ఏప్రిల్ 23 24 25 తేదీలలో కొత్తగూడెం పట్టణంలో జరుగుతున్న సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శర్బనాపురం గ్రామానికి చెందిన రైతు సంఘం మండల అధ్యక్షులు సుధ గానీ సత్త రాజయ్య , సిపిఎం పార్టీ వార్డు సభ్యులు కారే రాజు బుధవారం బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 23వ తేదీన జెండా ఆవిష్కరణ ఉంటుందన్నారు. రైతుల మీద సమస్యలు మాట్లాడేందుకు మహాసభలు ఏర్పాటు చేస్తున్న సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయందుకే బయలుదేరినమన్నారు.

# తడిసిన ధాన్యం ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలి.. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**నాంపల్లి, ఏప్రిల్,22(ప్రజా జ్యోతి)**

;మండల కేంద్రంలో మంగళవారం కురిసిన వడగండ్ల వానతో కొనుగోలు కేంద్రాల్లో తడిసి ముద్దయిన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పేర్కొన్నారు. బుధవారం మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. 10 నుంచి 15 రోజులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసి మ్యాచర్ వచ్చే సమయానికి వడగండ్ల వాన రావడంతో రైతన్నలు ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలని, జిల్లా కలెక్టర్ చొరవ చూపాలన్నారు. తాలు, తేమ పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దని, మిల్లర్ల వద్ద నిర్లక్ష్యం చేయరాదన్నారు. నాంపల్లి లో తడిసిన ధాన్యాన్ని ప్రత్యేకంగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని అన్నారు. రైతులు ఆందోళన చెందవద్దని ప్రభుత్వం కొనుగోలు చేసే విధంగా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి తహసీల్దార్ గూగులోతు దేవా సింగ్, వ్యవసాయ అధికారి బండారు శివ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్. అంజయ్య చారి, మండల కార్యదరి సుధనబోయిన రమేష్, సహాయ కార్యదర్శి నేతాల్ల రాజు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు జనం పాట జగన్, పెద్దాపురం సర్పంచ్ పల్లె వెంకటేష్ గౌడ్ ,మండల కార్యవర్గ సభ్యులు ఊరుపాక వెంకటయ్య, కోరే సత్తయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ అభినందన సభకు హాజరైన మాజీ ఎమ్మెల్యే సునీత

**ఆలేరు ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన ఒకటో వార్డు కౌన్సిలర్ పాకాల మౌనిక హరీష్ తండ్రి పాకాల రామ నరసయ్య ఉద్యోగ విరమణ అభినందన సభ బుధవారం దొంతిరి సోమిరెడ్డి గార్డెన్లో నిర్వహించగా ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హాజరై శాలువతో వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, 3 వ వార్డు



కౌన్సిలర్ యాట శివ ,4 వ వార్డు కౌన్సిలర్ కళ్యాణి మధు, ఉపాధ్యాయులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# గర్భిణీ స్త్రీలు పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలి: సర్పంచ్ దున్నా శ్రీనివాస్.

**నడిగూడెం, ఏప్రిల్ 22,ప్రజా జ్యోతి:**

గర్భిణీ స్త్రీలు,బాలింతలు చిన్నారులకు అంగన్వాడి ద్వారా అందిస్తున్న పౌష్టికాహారంను తప్పనిసరిగా తీసుకోవాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలో నడిగూడెం వేణుగోపాలపురం గ్రామాలలో పోషన్ పక్వాడ గ్రాడ్యుయేషన్ డే ను అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్ ద్వారా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు,చిన్నారులకు అందిస్తున్న పోషకాహారాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేస్తుందని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో మండలంలో అంగన్వాడి సెంటర్ లకు పక్కా భవనాలు నిర్మించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్ వైజర్ సరిత మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడి సెంటర్లకు అందిస్తున్న విద్య,పోషకాహారాలపై అవగాహన కల్పించారు. అంగన్వాడి విద్య పూర్తి చేసుకున్న చిన్నారులను 5 తరగతిలో ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు సిద్ధం చేయాలన్నారు. ప్రతి చిన్నారి ఆత్మవిశ్వాసంతో పాఠశాలకు వెళ్లేందుకు సిద్ధం చేయటమే పోషణ్ పక్వాడా గ్రాడ్యుయేషన్ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. పోషణ్ పక్వాడ గ్రాడ్యుయేషన్ డే ను పురస్కరించుకొని ప్రతిజ్ఞ చేయించారు. వేణుగోపాలపురం జరిగిన కార్యక్రమంలో చిన్నారులతో అంకెలు,అక్షరాలు,రైమ్స్ ప్రదర్శించారు. కార్యక్రమంలో వేణుగోపాలపురం సర్పంచ్ వేల్పుల సోమయ్య, ఉపసర్పంచ్ సంపత్ వీరబాబు,పల్లె దవఖాన డాక్టర్ హరినాథ్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రారెడ్డి, ఏఎన్ఎం రాధా,అంగన్వాడీ టీచర్లు కొండలమ్మ, స్వర్ణకుమారి,కవిత శకుంతల,చిట్టెమ్మ,లక్ష్మమ్మ, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి ఆయాలు, తల్లిదండ్రులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు వెంటనే విడుదల చేయాలి

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 22, (ప్రజాజ్యోతి):**

గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్‌లో ఉన్న మూడు నెలల జీతాలను తక్షణమే విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, సిఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య డిమాండ్ చేశారు. కార్మికుల సమ్మెలో పాల్గొని వారు మాట్లాడారు.డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి నెలల జీతాలు ఇంకా ఇవ్వకపోవడంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తక్కువ వేతనాలే ఉండగా, అవి కూడా ఆలస్యంగా చెల్లించడం వల్ల కుటుంబాల నిర్వహణ కష్టంగా మారిందన్నారు. వెంటనే పెండింగ్ జీతాలు విడుదల చేసి కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లించే విధానం అమలు చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి, పీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలను



అమలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఎండి మైనుద్దీన్, అలమురి మల్లయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి రామావత్ సోముల నాయక్, నాయకులు కళ్ళు చరణ్ రెడ్డి తదితరులు, కార్మికులు పాల్గొన్నారు.

# చంద్రమౌళి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**-రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హుజూర్ నగర్ ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)**



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గంజి చంద్రమౌళి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని రాష్ట్ర పౌరసరఫరాల,నీటి పారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. హుజూర్ నగర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, లక్ష్మీ నరసింహ గార్డెన్ ఫంక్షన్ హాల్ వ్యవస్థాపకులు, గంజి చంద్రమౌళి మృతి పట్ల మంత్రి ఉత్తమ్ సంతాపం వ్యక్తం చేశారు. గంజి చంద్రమౌళి నా చిరకాల మిత్రుడు, ఆప్తుడు, శ్రేయోభిలాషి అని అతని మృతి చాలా బాధాకరమని తెలిపారు.వారి కుటుంబానికి ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ,తన సహాయ సహకారాలు ఉంటాయని,కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేయడం కోసం నిస్వార్థంగా పనిచేసిన వ్యక్తి చంద్రమౌళి అని మంత్రి కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని తెలిపారు.

# ప్లాట్లు కొనుగోలు చేసి రోడ్డున పడ్డ 600 మంది పేదలు....

**సొంతింటి కల మాయమై మోసపోయిన అమాయకులు....**

రాజాపేట, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి )రాజాపేట మండలం చల్లూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని 322 సర్వే నెంబర్ లో ప్లాట్లు కొనుగోలు చేసిన దాదాపు 600 మంది అమాయకులు ఆర్థికంగా మోసపోయి రోడ్డున పడ్డారు. వివరాల్లోకి వెళితే 19 జూన్ 2019 న, చల్లూరు గ్రామములో సర్వే నెం. 322 లో శ్రీ కనస్ట్రక్షన్స్ డెవలప్పర్స్ ఉ అదర్స్ పేరున డి.టి.సి.పి. హైదరాబాద్ నుండి టి.ఎల్.పి.నెం. 112/2019/హెచ్. పేరుమీద 70.240 ఎకరములు లేఔట్ అనుమతి తీసుకున్నారు. ఈ లేఔట్ లో మా భూమి శ్రీకర్ హోమ్స్ ఉ డెవలప్పర్స్ డాక్యుమెంట్ నెం. 857/2016. స్థలం 15.00 ఎకరములు భూమి లేఔట్ ద్వార అనుమతి పొందగా, ఈ శ్రీకర్ హోమ్స్ లో కొల్లి శ్రీనివాస్ రావు అనే వ్యక్తి భాగస్థుడు కాగా డబ్లు.పి. 28769/2025 తేది 19 సెప్టెంబర్ 19 వ, తేది 2025 ద్వార తెలంగాణ హైకోర్టును శ్రీనివాస్ ఆశ్రయించారు. హైకోర్టు తేది 24 సెప్టెంబర్ 2025 న హైదరాబాద్ డి.టి.సి.పి. మూడు వారములలో విచారణ చేసి తగు చర్యలు తీసుకోమని ఉత్తర్వులు జారి చేసారు. డి.టి.సి.పి. అధికారులు ఇరు పార్టీలను పిలిచి దర్యాప్తు చేసి 24 జనవరి 2026 టి.ఎల్.పి. నెం. 112/2019/హెచ్ లేఔట్ రద్దు చేస్తు ఉత్తర్వులు జారీచేశారు . ఈ లేఔట్ లో 600 మంది కస్టమర్లు రిజిస్ట్రేషన్లు జరిగినవి. ఈ టి.ఎల్.పి. నెం. కు ఫైనల్ లేఔట్ రాదు. శ్రీ కనస్ట్రక్షన్స్ డెవలప్పర్స్ ఉ అదర్స్ కంపినీ మీద తగు చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం చేయగలరని కోరుతున్నారు.

తెలంగాణ రాష్ట్ర చరిత్రలో డిటిసిపి లేఅవుట్ రద్దు కావడం ఇదే మొదటిసారి. దీంతో సొంత ఇంటి కల నెరవేర్చుకునేందుకు అనేక ఇబ్బందులతో ప్లాటు కొనుగోలు చేసిన 600 మంది లబ్ధిదారులు లబోదిబోమంటూ రోడ్డున పడ్డారు.

# అంగన్వాడీ పాఠశాలలను సద్వినియోగం చేసుకోండి

**పుట్టిన బిడ్డకు వెంటనే**

**ముర్రుపాలను తాగించాలి**

**సూపర్వైజర్ సువర్ణ పిలుపు**

**సంస్థాన్ నారాయణపురం,**

ఏప్రిల్ 22, (ప్రజాజ్యోతి) : అంగన్వాడీ కేంద్రాలను గర్భిణీలు తల్లులు పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సువర్ణ కోరారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బుధవారం పోషణ పక్వాడ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రకరకాల ఆహార పదార్థాలను ప్రదర్శించారు. సందర్భంగా సూపర్వైజర్ సువర్ణ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలకు తల్లులకు పిల్లలకు పోషకాహారాన్ని అందిస్తున్నదని తెలిపారు. వెయ్యి రోజుల ప్రాముఖ్యతను తల్లులు, గర్భిణీలు, బాలింతలకు వివరించారు. పిల్లలు పుట్టిన వెంటనే ముర్రుపాలను తాగిస్తే రోగ నిరోధక శక్తి పెరుగుతుందని సూచించారు. పిల్లల ఎదుగుదలకు అంగన్వాడీ కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. తల్లులు పిల్లలు అంగన్వాడీ పాఠశాలలో అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, తల్లులు, బాలింతలు గర్భిణీ లు పిల్లలు పాల్గొన్నారు.



# పంట మార్పిడితో నేలలో పోషకాల సమతుల్యతను కాపాడవచ్చు: ఏవో

నాంపల్లి, ఏప్రిల్,22(ప్రజా జ్యోతి):పంట మార్పిడి పద్ధతిని ప్రారంభించడం ద్వారా నేలలో పోషకాల సమతుల్యతను కాపాడవచ్చు అని నాంపల్లి మండల వ్యవసాయ అధికారి బండారు శివ పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ధాన్యం పంటల తర్వాత పప్పులు లేదా కూరగాయలు వేయడంతో నత్రజని స్థాయిని పెంచి పంట వ్యాధులను తగ్గిస్తుంది.

నేల సారవంతం చేయడానికి సూచనలు:

1.సేంద్రియ ఎరువుల వినియోగం:సేంద్రియ ఎరువులు నేలలో పోషకాలను పెంచుతాయి. మరియు మట్టి సారాన్ని మెరుగుపరుస్తాయి. కంపోస్ట్, ఫార్మ్యార్డ్ ఎరువు గ్రీన్ మ్యాన్యూర్ (పచ్చి ఎరువు) వంటివి వాడాలి. ఇవినేలలో సూక్ష్మజీవుల క్రియాశీలతను పెంచి, నీటి సంరక్షణకు సహాయపడతాయి.పంట మార్పిడి పద్ధతిని అవలంబించడం ద్వారా నేలలో పోషకాల సమతుల్యతను కాపాడవచ్చు. ఉదాహరణకు, ధాన్యం పంటల తర్వాత పప్పులు లేదా కూరగాయలు వేయడం. ఇది నేలలో నత్రజని (నైట్రోజన్)స్థాయిని పెంచుతుంది మరియు పంట వ్యాధులను తగ్గిస్తుంది.

జీవ ఎరువుల వాడకం

జీవ ఎరువులు నేలలో సూక్ష్మజీవులను పెంచి పోషకాల లభ్యతను మెరుగుపరుస్తాయి. రైజోబియం, అజోటోబాక్టర్, ఫాస్ఫేట్ సాల్యూబిలైజింగ్ బ్యాక్టీరియా వంటి జీవ ఎరువులు వాడాలి. ఇవి నత్రజని స్థాపన మరియు ఫాస్ఫరస్ లభ్యతను పెంచుతాయి.

నేల పరీక్ష

నేల పరీక్ష చేయించుకోవడం ద్వారా నేలలో ఉన్న పోషకాల స్థాయిని తెలుసుకోవచ్చు. దాని ఆధారంగా ఎరువుల వినియోగాన్ని నిర్ణయించాలి.లి

సమగ్ర వ్యవసాయ పద్ధతులు:

సేంద్రియ మరియు జీవ ఎరువులతో పాటు రసాయన ఎరువులను సమతుల్యంగా వాడాలి. ఇది నేల సారాన్ని కాపాడుతుంది మరియు పర్యావరణానికి హాని కలిగించదు.

రైతులకు సూచనలు:

-నేల సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వండి.
-సేంద్రియ ఎరువుల తయారీలో స్వయం సమృద్ధి సాధించండి.
-పంట మార్పిడి మరియు అంతర పంటలను అనుసరించండి.

నేల సారాన్ని పెంచడం ద్వారా పంటల ఉత్పాదకతను మెరుగుపరచవచ్చు మరియు రైతుల ఆదాయాన్ని పెంచవచ్చు. అందువల్ల, రైతులు పైన పేర్కొన్న సూచనలను పాటించి స్థిరమైన వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలని కోరారు.



# ఉపాధి హామీ పనులు పరిశీలించిన జిల్లా అధికారి యామిని

**పాలకవీడు, ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి ):**

పాలకీడు మండలంలోని గుడుగుంట్లపాలెం గ్రామపంచాయతీ నందు జరుగుతున్న ఉపాధి హామీ పనులు సహాయ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి యామిని బుధవారం ఆకస్మికంగా సందర్శించినారు. పని ప్రదేశంలో కూలీలతో మాట్లాడి, పని వివరాలు తెలుసుకొని,గరిష్ట వేతనం 307 రూపాయలు వచ్చే విధంగా కూలీలకు అవగాహన కల్పించాలని, సిబ్బందినీ ఆదేశిస్తూ,. వేసవికాలంలో ఎండల తీవ్రత అధికమవుతున్న సందర్భంగా తప్పనిసరిగా రెండు సార్లు ఫోటో హాజరు తప్పని సరి అయినందున ఉదయమునే ఏడు గంటల లోపు పని ప్రదేశంలోకి వచ్చి 11 గంటల వరకు పని పూర్తి చేసుకోవలసిందిగా కూలీలకు తెలియజేసినారు. కూలిలకు , పని ప్రదేశం లో కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేయమని పంచాయతీ కార్యదర్శి వినయ్ ని ఆదేశించినారు.



గ్రామపంచాయతీ నర్సరీని సందర్శించి తగు సూచనలు చేసినారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం నందు ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి మండలంలో అన్ని గ్రామాల్లో పనులు అధిక మొత్తంగా పనులు కల్పించాలని , తక్షణమే ప్రణాళికలపై చర్యలు చేపట్టమని కూలీల సంఖ్య పెంచాలని , సూచిస్తూ, ఆదేశాలు జారి చేశారు. సహాయ గ్రామీణాభివృద్ధి అధికారి వెంట మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి లక్ష్మి, అదనపు కార్యక్రమ అధికారి రాజు గాదెపాక, పంచాయతీ కార్యదర్శులు వినయ్, రాజ్ కుమార్ ఉపాధి హామీ సాంకేతిక సహాయకులు శ్రీను, అన్వేష్ , అశోక్, వెంకన్న పాల్గొన్నారు.

# ఎండలనుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి .. సిహెచ్ఓ శ్రీనివాస్

**పాలకవీడు, ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి ):**

పాలకవీడు మండలంలో ని కోమటికుంట గ్రామంలో బుధవారం రోజున ఎండ, వేడి తీవ్రతలనుంది ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని సి హెచ్ ఓ సల్వాది శ్రీనివాస్ తెలియచేశారు.. ప్రస్తుతం జిల్లాలో ఎండలు తీవ్రంగా ఉన్నాయని ప్రజలు అందరూ జాగ్రత్త గా ఉండాలని అత్యవసరైతే తప్ప మధ్యానం 12 నుండి 3గం. ల మధ్య కాలంలో ఎవరు బయటకు వెళ్ళవద్దని, ఎవరైనా వడదెబ్బతో బాధపడితే సంబంధిత ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ, గ్రామ



పంచాయతీ కార్యదర్శి తదితర ప్రాంతాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయి కావున అందరూ వాటిని వినియోగించుకోవాలని ఓఆర్ఎస్ కలుపుకోవడం వాటిని వాడకం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమం లో ఎఎన్ఎమ్ నాగేంద్రమ్మ, నాగమణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి: రవీంద్ర కుమార్

**కొండమల్లెపల్లి, ఏప్రిల్ 22, (ప్రజా జ్యోతి):**

అకాల వర్షాలతో వరి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు.బుధవారం మండలంలోని చెన్నారం గ్రామంలో వర్షాల కారణంగా దెబ్బతిన్న వరి పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నష్టపోయిన ప్రతి రైతుకు తక్షణమే నష్టపరిహారం అందించాలని కోరారు.ఎకరాకు కనీసం రూ.50 వేల చొప్పున పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకున్న విషయాన్ని గుర్తు చేశారు.రైతుల సమస్యలపై బిఆర్ఎస్



పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# నాంపల్లిలో చలివేంద్రం ప్రారంభం

**నాంపల్లి, ఏప్రిల్, 22(ప్రజాజ్యోతి)**

:మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్ లో గ్రామ పంచాయతీ సౌజన్యంతో బుధవారం చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ నక్క చంద్రశేఖర్ ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి కుండలో నీరు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని అన్నారు. సహజ సిద్ధంగా చల్లబడిన ఈ నీరు అలసటను



త్వరగా తగ్గిస్తుంది. ఎండలు ముదురుతున్న వేళ మానవత్వంతో ఏర్పాటు చేసే ఈ చలివేంద్రాలు ఎందరో పేద ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఆసరాగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు , యువకులు తదితరులు పాల్గొన్నారు

# పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలి

నాంపల్లి, ఏప్రిల్,22(ప్రజా జ్యోతి):మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ మంగళవారం అకాల వర్షం వడగండ్ల వానకి పంట నష్టపోయిన రైతులకి ఆరుగాలం కష్టపడి పండించిన పంట ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో పోసి ఎండబెడితే అకాల వర్షం కారణంగా వరదల్లో పంట కొట్టుకపోవడం, తడవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు.అలాగే పండ్ల తోట రైతులు కూరగాయలు పండించే రైతులకు షరతులు లేని రుణాలు ఇచ్చి




ఆదుకోవాలని, విత్తనాలు, ఎరువులు ఉచితంగా ఇవ్వాలని సిపిఎం డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని తేమశాతం చూడకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైస్ మిల్లలతో మాట్లాడి త్వరతగతన ధాన్యాన్ని తరలించాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు వాసిపాక ముత్తిలింగం, దేవయ్య, వెంకటయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి..

**నూతనకల్.. ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి):**

విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని స్థానిక సర్పంచ్ కాసా నరేందర్ అన్నారు బుధవారం మండల పరిధిలోని అలుగునూర్ గ్రామంలో విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు నవోదయ గురుకుల సీట్లు రావడం ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి పై ప్రత్యేక దృష్టి పెట్టడంతోని సాధ్యమవుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శివయ్య ఉపసర్పంచ్ గోరెంట్ల వెంకన్న ప్రధానోపాధ్యాయులు ఉప్పు నాగయ్య దానబోయిన నాగేశ్వరరావు లింగాల శ్రీనివాస్ శ్రీలత రవీందర్ మల్లయ్య శ్రీనివాస్ సతీష్ విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే...

**నూతనకల్.. ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో బుధవారం ఘనంగా గ్రాడ్యుయేషన్ డే అక్షర వ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అంజ పెళ్లి నరసమ్మ సిడిపిఓ శ్రీవాణి ఏ సి డి పో సాయి గీత సూపర్వైజర్ సూర్య కళ ఏఎన్ఎం సరస్వతి రజిని సీతారాం రెడ్డి అంగన్వాడీ టీచర్లు అన్నపూర్ణ రేణుక ఆశా కార్యకర్తలు గ్రామస్తుల పాల్గొన్నారు



# బలవర్ధకమైన ఆహారం వాడకంపై అవగాహన

నాంపల్లి, ఏప్రిల్, 22 (ప్రజా జ్యోతి):మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు, స్త్రీలకు బలవర్ధకమైన ఆహారం వాడకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకిటి ప్రమీల పాల్గొని మాట్లాడారు.చిరుధాన్యాలలో అధిక పోషకాలు లభ్యమవుతాయని, క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా పిల్లల ఎదుగుదలను తల్లిదండ్రులు పరిశీలిస్తుండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల, అంగన్వాడి టీచర్ నాగలక్ష్మి, ఆశా వర్కర్లు, ఆయాలు, గ్రామ పెద్దలు, పిల్లలు ,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## కోదాడకు అదనపు జిల్లా కోర్టును మంజూరు చేయాలి

### నిర్మాణంలో ఉన్న కోర్టు భవనానికి నిధులు మంజూరు చేయాలి

**కోదాడ టౌన్, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి):**

కోదాడలో అదనపు జిల్లా న్యాయస్థానాన్ని మంజూరు చేయాలని కోరుతూ కోదాడ బార్ అసోసియేషన్ నాయకులు, సీనియర్ న్యాయవాదులు కలిసి బుధవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులను మర్యాదపూర్వకంగా కలిశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి నేతృత్వంలో హైకోర్టు పోర్ట్ పోలియో జడ్జి మాధవి దేవి, బిల్డింగ్ కమిటీ సభ్యులు, హైకోర్టు జడ్జిలు కార్తీక్ విజయ సేన రెడ్డి లను వారి ఛాంబర్‌లో భేటీ అయ్యారు. కోదాడలో కేసుల సంఖ్య మరియు భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా అదనపు జిల్లా కోర్టు ఏర్పాటుకు అన్ని అర్హతలు ఉన్నాయని వారు వివరించారు. దీనివల్ల స్థానిక ప్రజలకు, న్యాయవాదులకు ఎంతో సమయం, వ్యయం ఆదా అవుతుందని పేర్కొన్నారు. అలాగే కోదాడలో నూతనంగా నిర్మిస్తున్న కోర్టు భవన పనులను త్వరగా పూర్తి చేసేందుకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, ట్రెజరర్ కోడూరు వెంకటేశ్వరరావు, కల్చరల్ సెక్రటరీ గాలి శ్రీనివాస్ నాయుడు, సీనియర్ న్యాయవాదులు దేవబత్తిని నాగార్జున, సుధాకర్ రెడ్డి, పాలేటి నాగేశ్వరరావు, ఈదుల కృష్ణయ్య, నాగు బండి కృష్ణమూర్తి, అబ్దుల్ రహీం, కేఎల్ఎన్ ప్రసాద్, ఈసీ మెంబర్లు రంజాన్ పాషా, ధనలక్ష్మి, హేమలత, దుర్గ తదితరులు పాల్గొన్నారు.





## కోదాడ డిపో వద్ద ఆర్టీసీ కార్మికుల బైఠాయింపు

**కోదాడ టౌన్, ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి):**

రాష్ట్రవ్యాప్త ఆర్టీసీ జేఏసీ పిలుపులో భాగంగా కోదాడ డిపో ఎదుట డ్రైవర్లు, కండక్టర్లు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. బుధవారం ఉదయం డిపో గేటు వద్ద బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, కార్మికుల పొట్ట కొట్టవద్దని డిమాండ్ చేశారు. పోలీసులు చేరుకుని ఆందోళనకారులను అడ్డుకున్నారు. డిపో ఎదుట ధర్నా చేయడం వల్ల రాకపోకలకు ఆటంకం కలుగుతుందని, తక్షణమే అక్కడి నుంచి వెళ్లిపోవాలని పోలీసులు సిబ్బందికి స్పష్టం చేయడంతో కొంత ఉద్రిక్తత నెలకొంది.డిపో వద్ద నిరసన తెలపడానికి అనుమతి లేదని, తక్షణమే ఖాళీ చేయాలని హెచ్చరించారు. బస్సులు డిపోకే పరిమితం కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.




## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

కోదాడ టౌన్, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి):

భూమిని రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ఆ దిశగా విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఎస్ ఆర్ ఎమ్ విద్యాసంస్థల చైర్మన్ కేశినేని శ్రీదేవి పేర్కొన్నారు. బుధవారం భూమి దినోత్సవం సందర్భంగా స్థానిక ఎస్ఆర్ఎం సంకల్ప్ పాఠశాలలో డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పర్యావరణ పరిరక్షణపై అద్భుతమైన చిత్రాలను గీశారు. సేవ్ ఎర్త్, గో గ్రీన్ వృక్షారాపణ, నీటి సంరక్షణ వంటి సందేశాలతో విద్యార్థులు తమ సృజనాత్మకతను చాటారు. మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం వంటి అంశాలను చిత్రాల ద్వారా వివరించారు.





## విద్యార్థులకు శుభాకాంక్షలు: గౌతమి హైస్కూల్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే!





**దేవరకొండ,కొండమల్లేపల్లి, ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి):**

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేస్తూ, ౖూ= గౌతమి హైస్కూల్‌లో గ్రాడ్యుయేషన్ ప్రోగ్రాం అత్యంత వైభవంగా జరిగింది. విశేషాలు: ఖఖ+ పూర్తి చేసుకుని 1ర క్లాస్‌లోకి, అలాగే 5వ తరగతి పూర్తి చేసి 6వ తరగతిలోకి అడుగుపెడుతున్న విద్యార్థుల కోసం ఈ వేడుకను నిర్వహించారు. ముఖ్య అతిథులు: స్కూల్ ప్రిన్సిపల్ సైదులు , డైరెక్టర్లు నారాయణ మరియు వెంకన్న ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను అభినందించారు. పేరెంట్స్ స్పందన: పెద్ద ఎత్తున హాజరైన తల్లిదండ్రులు స్కూల్ యాజమాన్యం తీసుకుంటున్న చొరవపై సంతోషం వ్యక్తం చేశారు. పిల్లల సర్వతోముఖాభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## పాఠశాలలో ప్రతిభకు పతకాలు... మెరుగైన విద్యకు సైకిళ్ల బహుమతి

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి)

మున్సిపాలిటీ ముక్తాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు- తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పంతులు మధుబాబు వార్షిక నివేదికను సమర్పించారు. చైర్‌పర్సన్ ఇటమోని యాదమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో, ఏడవ తరగతి ప్రతిభావంతులైన విద్యార్థులకు దాతలు సన్న నర్సింహ, ఇటమోని నరేందర్ సైకిళ్లు అందజేశారు. అన్ని తరగతుల విద్యార్థులకు మెడల్స్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కొండమడుగు ఎల్లస్వామి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్నారని, తల్లిదండ్రులు ప్రభుత్వ విద్యపై విశ్వాసం ఉంచాలని సూచించారు.

కార్యక్రమం ముగింపులో ఉపాధ్యాయులు, దాతలను, సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మునుకుంట్ల బాలచంద్రం గౌడ్, బందారు శేఖర్ రెడ్డి, సప్పిడి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

**హుజూర్ నగర్, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి):**

మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని హుజూర్ నగర్ ఆర్డిఓ శ్రీనివాసులు అన్నారు. బుధవారం మట్టపల్లి శ్రీ స్వామివారి తిరు కల్యాణ మహోత్సవములు, ది.29.04.2026 నుండి 04.05.2026 వరకు నిర్వహించుటకు జిల్లా కలెక్టర్ జూన్ మీటింగ్ ద్వారా రాజస్వ మండలాధికారి అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమితి సమావేశం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవమునకు వేలాది మంది భక్తులకు ఎటువంటి ఆటంకములు జరగకుండా మిషన్ భగీరథ శాఖ వారిని కళ్యాణ మహోత్సవములకు నిరంతరం నీటి సరఫరా చేయుటకు, పోలీస్ శాఖ వారిని పటిష్ట భద్రత ఏర్పాటు చేయుటకు, ఆరోగ్య భద్రత శాఖ వారిని దేవస్థానం నందు ఒక మెడికల్ క్యాంపు, ఒక అంబులెన్స్ ఏర్పాటు చేయుటకు, రవాణా శాఖ వారిని కళ్యాణ మహోత్సవములకు అదనపు బస్సులు ఏర్పాటు చేయుటకు, విద్యుత్ శాఖ వారిని కల్యాణోత్సవం సందర్భంగా విద్యుత్ సరఫరాకు ఆటంకం కలగకుండా ఉండుటకు, మట్టపల్లి గ్రామపంచాయతీ వారిని దేవాలయ పరిసర ప్రాంతాలు పారిశుధ్యం చేయుటకు, ఫైర్ సర్వీస్ వారిని ఫైర్ ఇంజన్ స్టాండ్ వై చేయుటకు, సాగర్ సిమెంట్, నాగార్జున సిమెంట్ వారి సహకారంతో భక్తులకు పెరుగన్నం మజ్జిగ అందించుట, దేవస్థానం వారు క్యూలైన్స్ ఏర్పాటు, పార్కింగ్ స్థలంలో సీసీ




కెమెరా ఏర్పాటు, షవర్సు స్త్రీలు దుస్తులు మార్చుకొను గదులు, వృద్ధులకి, దివ్యాంగులకు ఉచిత ఆటో ఏర్పాట్లు చెయ్యాలని సూచనలు చేశారు. దేవస్థానం అనువంశిక ధర్మకర్త చెన్నూరు మట్టపల్లి రావు మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు వారి సహాయ సహకారాలు సేవా దృక్పథంలో అందించి శ్రీ స్వామివారి తిరు కళ్యాణ మహోత్సవములు విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో వి.శ్రీనివాస్ , ఆర్డీవో, కె భాస్కర్, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ నల్గొండ, దేవస్థాన అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావు, విజయకుమార్, దేవస్థాన కార్యనిర్వహణాధికారి బి.జ్యోతి, సీఐ చరమంద రాజు, హుజూర్ నగర్ తహసీల్దార్ మఠంపల్లి, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# భీమ్ ఆర్మీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా వడ్డేపల్లి నాగరాజు ఎన్నిక

నార్కట్ పల్లి, ఏప్రిల్ 22 ( ప్రజా జ్యోతి): నార్కట్పల్లి పట్టణానికి చెందిన వడ్డేపల్లి నాగరాజు నూతనంగా జిల్లా అధ్యక్షుడిగా భీమ్ ఆర్మీ రాష్ట్ర అధ్యక్షుడు వనం మహేందర్ ను ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ.. సామాజిక న్యాయం కోసం బహుజన రాజ్యాధికారం కోసం అంకితభావంతో పని చేస్తూ సంస్థను బలోపేతం చేయాలని కోరారు. నాయకులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. వడ్డేపల్లి నాగరాజు మాట్లాడుతూ... నాపై నమ్మకం ఉంచి నన్ను జిల్లా అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు వనం మహేందర్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.



# సమ్మె సైరన్ పూరించిన కార్మికులు

## డిపో కే పరిమితమైన బస్సులు

## తమ డిమాండ్లు నెరవేర్చాలంటూ జె ఎ సి నిరసన

**మిర్యాలగూడ, ఏప్రిల్ 22,( ప్రజాజ్యోతి ):**

తెలంగాణ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా నల్గొండ జిల్లా మిర్యాలగూడ ఆర్టీసీ డిపోలో కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కార్మికులు బుధవారం సమ్మెకు దిగారు. ఉదయం నుంచే కార్మికులు విధులని బహిష్కరించి డిపో ఎదుట నిరసన చేపట్టారు.కార్మికుల సమ్మె ప్రభావంతో డిపోకు చెందిన మెజారిటీ బస్సులు బయటకు రాలేదు.దీంతో డిపో ఆవరణలోనే బస్సులు వరుసగానిలిచిపోయాయి. ఇతర రాష్ట్రాలకు చెందిన బస్సులు, హైదరాబాద్ లాంటి ఇతర ప్రాంతాలకు వెళ్లే ఎలక్ట్రికల్ బస్సులు యధావిధిగా కొనసాగాయి. ఈ సందర్భంగా పలువురు జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వంలో పూర్తిస్థాయిలో విలీనం చేయాలని,వేతన సవరణ బకాయిలను వెంటనే చెల్లించాలని, అలాగే కార్మికుల ఇతర దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని వారు నినదించారు.సమ్మె కారణంగా







ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ముఖ్యంగా సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు గంటల తరబడి బస్టాండ్‌లో నిరీక్షించాల్సి వచ్చింది.అధికారులు ప్రత్యామ్నాయంగా కొన్ని అద్దె బస్సులను నడుపుతున్నప్పటికీ, అవి ప్రయాణికుల రద్దీకి ఏమాత్రం సరిపోవడం లేదు.అరకొరగా నడుస్తున్న ఈ బస్సుల్లో జనం ప్రయాణించారు.?ప్రభుత్వం వెంటనే స్పందించి తమ 32 డిమాండ్లను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఈ సమ్మెను మరింత ఉధృతం చేస్తామని ఆర్టీసీ జేఏసీ నాయకులు హెచ్చరించారు. డిపో వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. మిర్యాలగూడ జేఏసీ చైర్మన్ ఏ నరసింహ, కన్వీనర్ సోమయ్య, ట్రెజరర్ కోటయ్య, వైస్ చైర్మన్ వెంగల్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు టి పాండురంగయ్య, శ్రీనివాస్, పి ఎన్ రావు, రంగారెడ్డి, వెంకటేశ్వర్లు, జ్యోతి,సుజాత, కొండలు, రమేష్,విజయ్, అశోక్ బాలు, తివారి తదితరులు పాల్గొన్నారు.



# విద్యపై పెట్టుబడి.. భవిష్యత్తుకు పునాది!

**ప్రభుత్వ బడుల బలోపేతమే మా లక్ష్యం**

**కార్పొరేట్ స్థాయి విద్యను పేదలకు చేరువ చేస్తాం**

**దేవలమ్మ నాగారం పాఠశాల వార్షికోత్సవంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి**

**చౌటుప్పల్ ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):**

పిల్లల ఉన్నత విద్యపై తల్లిదండ్రులు చేసే ఖర్చు వ్యయం కాదని, అది వారి భవిష్యత్తుకు వేసే బలమైన పునాది అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం దేవలమ్మ నాగారం ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. దేవలమ్మ నాగారం వంటి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి ధీటుగా తీర్చిదిద్దుతున్నామని, తద్వారా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని వివరించారు. పేద ప్రజలు ప్రైవేటు పాఠశాలలకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బంది పడకూడదన్నదే ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు.ప్రభుత్వం ఎన్ని వసతులు






కల్పించినా, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్రే అత్యంత కీలకమని ఎమ్మెల్యే అన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అందించి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా మార్చాలని కోరారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, స్థానిక సర్పంచ్ సుగురు గౌరీ శ్రీనివాసులు, ఉప సర్పంచ్ అనూప్ రెడ్డి, పబ్బు రాజు గౌడ్,వరకాంతం జంగారెడ్డి, బోయ దేవేందర్, ప్రధానోపాధ్యాయుడు కోమటిరెడ్డి నరసింహారెడ్డి స్థానిక వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు

# రాజాపేట లో ఖర్గే దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిజెపి



రాజాపేట ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి )తమిళనాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ జాతీయ పార్టి అధ్యక్షుడు మల్లిఖర్జున కార్గే దిష్టిబొమ్మను బుధవారం రాజపేట మండల కేంద్రంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో దహనం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ ప్రపంచంలోనే అన్ని దేశాలు కీర్తించే మోడీ మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన మల్లికార్జున కార్గేకి మతిభ్రమించిందని వెంటనే అతనిపై కేసు నమోదు చేసి పిచ్చాసుపత్రికి తరలించాలని గతంలో కూడా స్వయం ప్రతిపత్తి గల రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మీద అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు గుర్తు చేశారు. ఖర్గే పార్టీ నుండి బహిష్కరించాలని లేని పక్షాన భరతజాతి కాంగ్రెస్ పార్టీని క్షమించదన్నారు. ఈ కార్యక్రమంలో కాసోజు సంపత్, దాచేపల్లి శ్రీనివాస్, కుమ్మరి లక్ష్మణ్, మెండు భగవాన్ రెడ్డి, అంకతి భాస్కర్,బూర్గు శేఖర్ రెడ్డి, సాధనబోయిన శెంకర్, చిగుల్లా బీరయ్య, బిర్రు సురేష్, ఎక్కలదేవి శ్రీహరి, మెడబోయిన శివరాములు, కాకల్లా నవీన్, సంగెమ్ వేణు, మెండు మనికంఠ తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేషన్ డే సంబరాలు

రాజాపేట ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి )రాజపేట మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం - 2 లో బుధవారం గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పార్వతి ముందుగా తల్లుల సమావేశం ఏర్పాటు చేసి అంగన్వాడి కేంద్రం లో ప్లే స్కూల్ ద్వారా పిల్లలకు ఏ విధంగా ఆటపాటల ద్వారా విద్యను అందించటం, వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మంచి పౌష్టికాహారాన్ని అందజేయడం, ప్రతి నెల బరువు ఎత్తును సరి చూసుకుంటూ బరువు తక్కువగా ఉన్న పిల్లలకు అదనపు పౌష్టికాహారాన్ని ఇస్తూ తల్లులకు తగిన సలహాలు సూచనలు అందజేస్తూ, గర్భిణీ బాలింతలకు తగిన పౌష్టికాహారాన్ని ఇస్తూ ప్రతి నెల అంగన్వాడీ కేంద్రంలో రెండో శనివారం రోజున ఆరోగ్య సిబ్బందిచే ఆరోగ్య తనిఖీలు చేయిస్తూ సేవలను అందిస్తున్నట్లు వివరించారు. ఐదు సంవత్సరాలు పూర్తి అయిన పిల్లలు ప్లే స్కూల్ విద్యను పూర్తి చేసుకుని వచ్చే సంవత్సరానికి ఒకటో తరగతికి వెళ్తున్న పిల్లలు ప్రోగ్రెస్ కార్డును తల్లిదండ్రులకు వివరిస్తూ అందజేశారు ఈ సేవలన్నీ ఆన్లైన్ లో ఏవిధంగా పొందుపరుస్తున్న విషయాలను తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తల్లులు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రానికి పంపించిన తర్వాత తమ పిల్లలు అన్ని ఆటలలో పాటల్లో చురుగ్గా ఉంటున్నారని అంగన్వాడీ కేంద్రానికి పంపించడం తమకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తల్లులు ఎర్రగోకుల సంతోష, దుబ్బాసి వెన్నెల, పొలిమేర ప్రభావతి, కొత్త భానుప్రియ, పెద్దోళ్ల సరిత, మేకల పవిత్ర, మామిడి మల్లీశ్వరి ఆయమ్మ కోయ విజయ చిన్నారులు పాల్గొన్నారు.



# పోషకాహారాన్ని తీసుకోవటం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం

## అంగన్వాడీల్లో పునాది విద్య పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు కీలకం

### - మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్

### అంగన్వాడీల్లో గ్రాడ్యుయేషన్ డే





**మిర్యాలగూడ, ఏప్రిల్ 22,( ప్రజాజ్యోతి ):**

ఐసిడిఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ సీడీపీఓ రేఖల మమత ఆధ్వర్యంలో బుధవారం మిర్యాలగూడ పట్టణం లోని క్లాత్ అసోసియేషన్ బిల్డింగులో పోషణ్ పక్వాడ,ఈసీసీఈ డే గ్రాడ్యుయేషన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలోమున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు .పోషణ్ పక్వాడలో ?చిన్నారులు, గర్భిణులు మరియు బాలింతలలో పోషకాహార లోపాన్ని నివారించడమే లక్ష్యంగా ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. పోషకాహారం యొక్క ప్రాముఖ్యతనువివరించారు. చిన్నారులఎదుగుదలకు అవసరమైన తృణధాన్యాలు, పప్పు దినుసులు, ఆకుకూరలు మరియు పండ్లతో కూడిన ప్రదర్శనను వైస్ చైర్మన్ పరిశీలించారు. తక్కువ ఖర్చుతో లభించే పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్నినిర్మించవచ్చుని ఆమె పేర్కొన్నారు. అనంతరం గ్రాడ్యుయేషన్ వేడుకలునిర్వహించారు. ?అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యను పూర్తి చేసుకున్న చిన్నారుల కోసం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ?ప్రాథమిక విద్యను పూర్తి చేసి, ఒకటవ తరగతిలోకి అడుగుపెడుతున్న చిన్నారులకు వైస్ చైర్మన్ శిరీష పట్టాలు మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు. ?చిన్నారులుగ్రాడ్యుయేషన్ గౌన్లు, టోపీలు ధరించి ఎంతో ఉత్సాహంగా ఈ వేడుకలో పాల్గొన్నారు. ?బాల్య దశలో అంగన్‌వాడీలు అందించే పునాది విద్య పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఎంతో కీలకమని శిరీష అన్నారు .?ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పి.శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ స్థానిక వార్డ్ కౌన్సిలర్ బంటు శ్రీను, సీడీపీఓ మమత,సూపర్ వైజర్లు నాగమణి,నజీమ బేగం మహమ్మద్, రాధిక, వాణి , హేమ, నిహారిక , కవిత, ?అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు. ?పెద్ద సంఖ్యలో తల్లులు మరియు చిన్నారులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడుదామంటూ... విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిళ్ల పంపిణి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 22,( ప్రజాజ్యోతి ):**



నేటి బాలలే రేపటి సమాజ నిర్మాతలని,
పాఠశాల స్థాయి నుండే పర్యావరణం పట్ల అవగాహన కలిగివుండి దరిత్రి ని కాపాడాల్సిన అవసరం ప్రతీ విద్యార్థి పై ఉందని గుంటూరు బ్రదర్స్ చంద్రశేఖర్, రామ్మోహన్ అన్నారు. నేను నా మిర్యాలగూడ ప్రోగ్రామ్ లో మిర్యాలగూడ ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ బ్రదర్స్ సేవలను స్ఫూర్తిగా తీసుకొని,ఏప్రిల్ 22 దరిత్రి దినోత్సవం మరియు తమ తండ్రి గుంటూరు వెంకటేశ్వర్లు గారి వర్ధంతి సందర్భంగా పట్టణం లోని ఎన్ ఎస్ పి క్యాంపు ప్రాథమిక పాఠశాల,ఉర్దూమీడియం, బంగారిగడ్డ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు సుమారుగా 200 లు స్టీల్ బాటిల్స్ ను గుంటూరు కుటుంబ సభ్యులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ పేద విద్యార్థులుచదువుతున్న పాఠశాలలకు ప్లాస్టిక్ బాటిల్స్ వినియోగించకుండా స్టీల్ బాటిల్స్ అందజేయడం అభినందనీయం అన్నారు. ఉపాధ్యాయులు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ గతం లో కూడా గుంటూరు బ్రదర్స్ పిల్లలకు నోట్ బుక్స్ పంపిణి చేశారని, పెన్షన్ భవనం దగ్గర వృద్ధులు కూర్చోవడానికి వీలుగా సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేయడం తో పాటు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న చంద్రశేఖర్, రామ్మోహన్ కుటుంబ సభ్యులను అభినందిస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు కుటుంబ సభ్యులు అరుణ, సుజాత, కోటేశ్వరి, గజ్జి శ్రవణ్ కుమార్, శ్రీదేవి,సాయిశ్రీ , శ్రీహర్క,శ్రీహర్ష హెడ్ మాస్టర్ వకుళ, ఉపాధ్యాయులు లక్ష్మినారాయణ,ఇందిరా, గీత,ఆదిలక్ష్మి,వెంకట లక్ష్మి, దీప, మల్లేశ్వరి, స్వాతి, పాతిమా సిబ్బంది భూలక్ష్మి, మధారమ్మ విధార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రచార ఆర్భాటాలు వద్దు.. ప్రజల కష్టాలు తీర్చండి

### నన్ను విమర్శించే సమయం.. అభివృద్ధిపై కేటాయిస్తే మునుగోడు బాగుపడుతుంది

### చౌటుప్పల్ ఫ్లైఓవర్ పనులపై ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి కూసుకుంట్ల హితవు

**చౌటుప్పల్, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి):**

మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి తనపై చేసే వ్యక్తిగత విమర్శలను పక్కన పెట్టి, నియోజకవర్గ వికాసంపై దృష్టి సారించాలని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సూచించారు. బుధవారం చౌటుప్పల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ సమస్యల పరిష్కారం కంటే కేవలం సామాజిక మాధ్యమాల్లో 'రీల్స్' చేస్తూ ప్రచారానికే ఎమ్మెల్యే ప్రాధాన్యమిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో మునుగోడులో సాగు, తాగునీటి ప్రాజెక్టులతో పాటు వంద పడకల ఆసుపత్రిని నిర్మించి ఎంతో అభివృద్ధి చేశామని కూసుకుంట్ల గుర్తుచేశారు. ఫ్లోరోసిస్ పీడను శాశ్వతంగా తరిమికొట్టామన్నారు. అయితే గత ఏడాది కాలంగా చౌటుప్పల్ ఫ్లైఓవర్ పనులను పట్టించుకున్న నాథుడే లేరని, ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోందని మండిపడ్డారు. తాము చేసిన పోరాటం వల్లే అధికారులు అండర్‌పాస్ ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేశారని తెలిపారు. రైతు భరోసా, కళ్యాణ లక్ష్మి వంటి సంక్షేమ పథకాల అమలుపై ఎమ్మెల్యే అసెంబ్లీలో నోరు మెదపడం లేదని నిలదీశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకం కోతలతో రైతులు నష్టపోతున్నా పట్టించుకోవడం లేదన్నారు. "రాజకీయ సవాళ్లు మానేసి అభివృద్ధిపై చర్చకు రా.. దమ్ముంటే రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలో తేల్చుకుందాం" అని




ఎమ్మెల్యేకు సవాల్ విసిరారు. నియోజకవర్గ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పెద్దది బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ కొయ్యడ శేఖర్ గౌడ్, బీఆర్ఎస్ మున్సిపల్ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, గిర్కటి నిరంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# రోగులను అక్కున చేర్చుకోండి..సరైన వైద్యం అందించండి !

### విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### – ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, ఏప్రిల్ 22,( ప్రజాజ్యోతి ):**

మండుతున్న ఎండలకు అస్వస్థత పాలై చికిత్స కోసం వచ్చే









రోగులను వైద్యులు సిబ్బంది అక్కున చేర్చుకోవాలని, సకాలంలో వైద్యం అందించి స్వస్థత చేకూర్చాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ఆదేశించారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలో రోగులకుఅందుతున్న వైద్య సేవలు, మౌలిక సదుపాయాలు మరియు సిబ్బంది పనితీరును ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆసుపత్రిలోని అన్ని వార్డులను సందర్శించి, అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడారు. వారికి అందుతున్న చికిత్స, మందుల పంపిణీ మరియు ఆహారం పంపిణీ పట్ల ఆరా తీశారు. అనంతరం వైద్యులు మరియు నర్సింగ్ సిబ్బంది తో మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తుందని, అందుకు తగ్గట్టుగా వైద్యులు సిబ్బంది వివిధ రోగాలతో వచ్చే పేదవారిపట్ల అంకితభావంతో పనిచేసి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. సిబ్బంది సమయపాలనను ఆయన తనిఖీ చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగయ్యను ఆదేశించారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ ఉన్నారు.

# పవర్ లూమ్స్ కార్మికుల సమస్యల గురించి గుత్త సుఖేందర్ రెడ్డి కి వినతిపత్రం సమర్పణ.

రాజాపేట, ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి ) యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన పద్మశాలి నాయకులు బుధవారం హైదరాబాద్ లోని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ని వారి స్వగృహంలో కలిసి చేనేత పవర్లూమ్స్ కార్మికుల సమస్యల గురించి వినతి పత్రం అందజేసిన, రఘునాథపురం మాజీ సర్పంచ్ యాదాద్రి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గాడి పెల్లి శ్రవణ్ కుమార్ నేత, రాష్ట్ర యువజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రెటరీ సామల భాస్కర్ నేత, లు పవర్ లూమ్స్ త్రిఫ్ట పథకం సమస్య గురించి చేనేత పవర్ లూమ్స్ కార్మికుల రుణమాఫీ,ఉచిత కరెంటు గురించి వినతి పత్రం అందజేసి సమస్యను వివరించడం జరిగింది,పవర్లూమ్ కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన త్రిఫ్ట పథకం మే 2025 ముగిసింది. త్రిఫ్ట్ పథకం ముగిసి 11 నెలలు అవుతున్న ఇంకా ప్రారంభం కాలేదని త్రిఫ్ట్ పథకం ప్రారంభం చేసే విధంగా సీఎంతో చేనేత జౌళిశాఖ మంత్రి తో మాట్లాడి వెంటనే తిరిగి త్రిఫ్ట్ పథకం ప్రారంభించాలని .త్రిఫ్ట్ పథకం చేనేత కార్మికులకు 8% డిపాజిట్ చేస్తే వారి ఖాతాకు ప్రభుత్వం16% జమ చేయుచున్నది 1200 జమ చేస్తే 2400 ఇస్తుంది) అదే మాదిరిగా పవర్లూమ్ వారికి జమ చేయాలని కోరనైనది, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ లో

మర మగ్గాలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేసింది , తమిళనాడులో మర మగ్గాలకు750 యూనిట్లు ఫ్రీ గా ఇస్తున్నారని,అదేవిధంగా మన తెలంగాణలో కూడా ప్రభుత్వం అమలు చేయాలని పవర్ లూమ్ కార్మికులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు,ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించి పై సమస్యలు గురించి వెంటనే ఫోన్లో సీఎం రేవంత్ రెడ్డి తో చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో ఫోన్లో వారు, మాట్లాడారు త్రిఫ్ట పథకం అతి త్వరలో ప్రారంభించే విధంగా అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు మరో 10 నుండి 15 రోజుల్లో త్రిఫ్ట్ పథకం ప్రారంభిస్తామని శాసనమండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి కి సీఎం తెలిపారు, ఈ సందర్భంగా వారిని చేనేత శాలువాతో ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో



రఘునాథపురం మాజీ సర్పంచ్ జిల్లా ఉపాధ్యక్షులు గాడి పెల్లి శ్రవణ్ కుమార్ నేత, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి యువజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సామల భాస్కర్ నేత, పద్మశాలి నాయకులు లెగిసెట్టి సత్యనారాయణ లు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ రేణుక ఎల్లమ్మ నాభి శిల ప్రతిష్ట కార్యక్రమం



**మునుగోడు, ఏప్రిల్, 22, (ప్రజా జ్యోతి )**

మునుగోడు మండలం కేంద్రంలోని కిష్టాపురం గ్రామంలో శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ మరియు నాభిశీల ప్రతిష్ట మహోత్సవ ఆహ్వాన పత్రిక విడుదల చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాలుగు శ్రీను. మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు. మాజీ జెడ్పిటిసి జాజుల అంజయ్య గౌడ్. మాజీ సర్పంచ్ నందిపాటి రాధా రమేష్. గ్రామ శాఖ అధ్యక్షులు మునుకుంట్ల పరమేష్. వార్డు మెంబర్ మహేశ్వరం భరత్. దాడి గోపాల్ రెడ్డి. కోనేటి సుదర్శన్. నారాయణదాస్. మాసయ్య. పరమేష్. నరసింహ.పాండు. వేణుగోపాల్. శ్యామ్. సాగర్ తదితరులు పాల్గొన్నారు..

# ధాన్యం కోనుగోలు వేగవంతం చేయాలి :డిఆర్ డివో వై శేఖర్ రెడ్డి

**నిడమానూరు, ఏప్రిల్ 22(ప్రజాజ్యోతి):**

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని నల్లగొండ డిఆర్డివో వై శేఖర్ రెడ్డి అన్నారు.బుధవారం మండలంలోని ఊట్కూరు,మారుపాక ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అకస్మిక తనీఖీ నిర్వహించారు.ఐకేపి కేంద్రం నిర్వాహకులు డిఆర్ డివో కి లారీల కొరత తీవ్రంగా ఉండడంతో కాంటాలు నిలిపివేసినట్లు



పేర్కొన్నారు.ఈ విషయం పై డిఆర్ డివో వెంటనే స్పందించి డిఎం కు పోన్ చేసి మాట్లాడారు.అదేవిధంగా ఈ విషయం పై ఎట్టి పరిస్థితుల్లోనూ కాంటాలు ఆపవద్దని కమిటీకి ఆదేశించడం జారీ చేశారు.అనంతరం ఆయా గ్రామాల్లోని నర్సరీలు, ఉపాధి హామీ పథకం పనులను అకస్మిక తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో ఊట్కూర్ గ్రామ సర్పంచ్ వసుమతి నర్సింహం ,ఏపిఎం నరహరి, సిసిఎస్ సైదులు,సంఘమని,చారీ, కమిటీ సభ్యులు, ఏఈవోలు,టిఏ,ఎఫ్ఏ, రైతులు తదితరులు పాల్గొన్నారు



# డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పై ఈఎల్వి ఫౌండేషన్ పోరుకు సిద్ధం

## ఫ్లోరోసిస్ విముక్తికి కృష్ణా సాగునీరే శరణ్యం

## మునుగోడు దేవరకొండ ప్రజలకు సాగు నీరు ఇంకెప్పుడిస్తారు

## “ఏదుల” వద్ద 436 మీటర్ల ఎత్తు నుంచి డిండి కాలువకు నీటి సరఫరా సంగతి తేల్చాలి..!?

## నీటి సరఫరా కాలువలు, నీటి నిలువ చెరువులు ప్రాజెక్టులు పూర్తి చేసేది ఎప్పుడు...!?

## సాగునీటి ప్రాజెక్టులపై దశాబ్దాల ప్రభుత్వ అలసత్వాన్ని ప్రశ్నిస్తున్న ఈ ఎల్ వి భాస్కర్

## కరపత్రాలతో మునుగోడు దేవరకొండ ప్రజలలో చైతన్యం

**సంస్థాన్ నారాయణపురం,**

ఏప్రిల్ 22, (ప్రజాజ్యోతి) : డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులపై దశాబ్దాల ప్రభుత్వ అలసత్వాన్ని నిరసిస్తూ ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోరుకు సిద్ధమవుతున్నారు. అదిగో ఇదిగో అంటూ ఆశలు కల్పిస్తూ వస్తున్న ప్రభుత్వాలపై ప్రజల తరఫున డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పూర్తికి ఇ.ఎల్.వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజలను చైతన్య పరుస్తున్నారు. ఇప్పటికే మండల




తహసిల్దార్లకు వినతి పత్రాలు ఇచ్చి కదలిక తీసుకువచ్చారు. ఇటీవల డిండి ప్రాజెక్టుల నిర్మాణంపై ప్రభుత్వ అలసత్వం, సాగునీటి ఆవశ్యకతపై కరపత్రాలు ముద్రించి చర్లగూడెం ప్రాజెక్టు వద్ద ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కరపత్రాలను ఇప్పుడు మునుగోడు దేవరకొండ నియోజకవర్గాలలోని అన్ని గ్రామాల ప్రజలకు పంపిణీ చేస్తున్నారు. మునుగోడు దేవరకొండ నియోజకవర్గాల ప్రజలు సాగు తాగునీటి కలల సాకారం కోసం ప్రభుత్వాలపై ప్రజలు పార్టీలు దశాబ్దాలుగా పోరాటాలు చేస్తూ వస్తున్న ఫలితాలు మాత్రం రావడం లేదు. దీనితో ప్రజల నుంచి వస్తున్న సాగునీటి ఇబ్బందుల మేరకు డిండి లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేయడం ఒక్కటే ఈ రెండు నియోజకవర్గాల ప్రజలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ భావించారు. అందుకు అనుగుణంగా ఈ ప్రాజెక్టుల పూర్తికి ప్రజలతో కలిసి పోరుకు సిద్ధమవుతున్నారు. దేశంలోనే అత్యధిక ఫ్లోరోసిస్ వ్యాధిగ్రస్తులు మునుగోడు దేవరకొండ నియోజకవర్గాలలో నివసిస్తున్నారు. ఈ ఫ్లోరోసిస్ రక్కసి నుంచి ప్రజలు బయటపడడానికి సాగు తాగునీటి ని అందించడం ఒక్కటే మార్గమని నిపుణులు స్పష్టం చేశారు. ఈ రెండు నియోజకవర్గాల ప్రజలకు కృష్ణ నీటి తరలించి సాగు తాగు నీటిగా వాడితేనే పరిష్కారం లభిస్తుందని నిపుణులు స్పష్టం చేశారు. కృష్ణా నీటి వరదలతో ఈ రెండు నియోజకవర్గాలలోని లక్షలాది ఎకరాలను సాగునీటి ప్రాంతాలుగా మార్చడానికి ప్రాజెక్టులు కట్టాల్సిన ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కబెడుతూ వస్తున్నాయి. ఎన్నికలు వచ్చినప్పుడు ప్రజలకు హామీలు ఇవ్వడం తరువాత మర్చిపోవడం పరిపాటిగా మారుతూ వస్తున్నది. అనేక ఏళ్లుగా ఈ ప్రాంతానికి సాగు తాగునీరు అందించాలని అన్ని పార్టీల నాయకులు ప్రజలు ఆందోళన కార్యక్రమాలు చేస్తూ వస్తున్నారు తప్ప ప్రభుత్వాలు పట్టించుకోలేదు. తెలంగాణ ఉద్యమ సమయంలో బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ దిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేస్తానని ఈ రెండు నియోజకవర్గాలకు సాగు తాగునీటి అందిస్తానని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక 2015 లో దిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో భాగమైన శివన్న గూడెం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. కానీ తన ప్రభుత్వ హయాంలో పూర్తి చేయలేకపోయారు. 2023 డిసెంబర్ లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఇప్పటికీ కొన్ని ప్రాజెక్టుల పనులు దగ్గర పడుతున్న నీటిని సరఫరా చేసే ఏదుల రిజర్వాయర్ వద్ద నుంచి కాలువలు, టన్నెల్ పనులు, నీటిని నిల్వ చేసే చెరువులు ప్రాజెక్టులు పూర్తి చేయాల్సి ఉంది. అందుకు రైతుల వద్ద నుంచి భూసేకరణ చేసి వారికి



నష్టపరిహారాలు చెల్లించాల్సి ఉంది. ఈ పనులన్నింటినీ గత ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం అంతా సీరియస్ గా పట్టించుకోకపోవడంతో ప్రాజెక్టు పనులన్నీ వెనక ముందు కు నడుస్తున్నాయి.

### ఏదుల రిజర్వాయర్ వద్ద 436 మీటర్ల ఎత్తు నుంచే నీటిని సరఫరా చేయాలి

డిండి లిఫ్ట్ ఇరిగేషన్ కాల్వలకు నీటిని సరఫరా చేసే ఏదుల రిజర్వాయర్ వద్ద ప్రభుత్వం నిర్ణయించిన 436 మీటర్ల ఎత్తు నుంచి నీటిని సరఫరా చేయాలని ఈ ఎల్వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ప్రభుత్వం 436 మీటర్ల ఎత్తును నిర్ణయించినా మహబూబ్నగర్ జిల్లా సాగునీటి ఇంజనీర్లు, ఈఎన్సీ కి 440 మీటర్ల ఎత్తు నుంచి వెండి కాలువకు నీటిని తీసుకువెళ్లాలని నిర్ణయించిన విషయంలో ఇప్పటికీ ప్రభుత్వ స్పష్టత లోపించిందని భాస్కర్ విమర్శించారు. మొదట ప్రభుత్వం నిర్ణయించిన విధంగానే నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టులను పూర్తి చేసి ఈ ప్రాంత రైతాంగానికి సాగునీటిని సరఫరా చేయాలని, ఫ్లోరోసిస్ వ్యాధి నుంచి ప్రజలను కాపాడాలని ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.



# ప్రజల సొమ్ములను అవినీతికి పాల్పడ్డ పలివెల మాజీ సర్పంచ్ బాలరాజు మాజీ కార్యదర్శి మానస





**మునుగోడు, ఏప్రిల్, 22, (ప్రజా జ్యోతి )**

మునుగోడు మండల కేంద్రంలోని పలివెల గ్రామపంచాయతీ మాజీ కార్యదర్శి మాజీ సర్పంచ్ గజ్జల బాలరాజు గౌడ్ వీరిద్దరూ కలిసి నకిలీ బిల్లులు సృష్టించి ఎలాంటి ఎంబిలు లేకుండా తన ఇష్టం వచ్చిన రీతిలో బిల్లులు డ్రా చేయడం జరిగింది బాధ్యత గల ప్రభుత్వ అధికారై ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేసేది పోయి ప్రభుత్వ ప్రజాదానాన్ని దుర్వినియోగం చేసిన 72 లక్షల రూపాయలని లూటీ చేశారు గతంలో డిపిఓ ఇవ్వడం జరిగింది ఎంక్వయిరీ రిపోర్టులో తేలింది వెంటనే మాజీ కార్యదర్శి మానస నకిలీ బిల్లులు ఇంటి పన్నులు నల్ల బిల్లులు సృష్టించి తన ఇష్టం వచ్చిన రీతిలో వసూళ్లకు పాల్పడింది సస్పెండ్ చేసి వీరిద్దరిపై రెవిన్యూ యాక్టివ్ పెట్టి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం ప్రజాధనాన్ని లూటి మాపిచేసి తన ఇష్టం వచ్చిన రీతిలో చేసింది కావున వెంటనే ఆమని జాబు నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నాం బీసీ యువజన కార్యదర్శి ఆనగంటి కృష్ణ మరియు గ్రామ ప్రజలు

# జిల్లాలోని గ్రామీణ ప్రాంతములలో వేసవి క్రీడా శిక్షణా తరగతుల దరఖాస్తుల కు ఆహ్వానం;

జిల్లాలోని గ్రామీణ ప్రాంతములలో వేసవి క్రీడా శిక్షణా శిభిరాలను నిర్వహించుటకు వ్యాయామెపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారుల నుండి దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు డి వై ఎస్ ఓ వెంకటేష్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము ,రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ( శాట్స్), జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని గ్రామీణా ప్రాంతములో ఈ నెల 24నుండి జూన్ 7వరకు వేసవిలో నిర్వహించే ( వివిధ క్రీడాంశాలకు ) క్రీడాశిక్షణా శిభిరాలు నిర్వహించదలచిన వ్యాయామెపాధ్యాయులు ( పి.డి లేదా పి.ఇ.టి) లేక సీనియర్ క్రీడాకారుల నుండి దరఖాస్తులు కోరడమైనది. సీనియర్ క్రీడాకారులైతే కనీసం జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని ఉండాలి. తమ దరఖాస్తుతో పాటు సంబంధిత క్రీడలలో తాము సాధించిన దృవపత్రములను (సర్టిఫికెట్స్) జతపరుచవలెను. స్థానికంగా ఉండి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించగలిగే వారు మాత్రమే దరఖాస్తు చేసుకోనవలెను. దరఖాస్తును జిల్లా యువజన మరియు క్రీడాల కార్యాలయము మినీ స్టేడియం నారాయణపేట జిల్లా నందు వ్యక్తిగతంగా లేదా పోస్టు ద్వారా 23-04-2026 తేదీలోగా అందేలా పంపవలయును . గ్రామీణ మరియు కొత్త సెంటర్లకు ప్రాముఖ్యత ఇవ్వబడుననీ తెలిపారు.

# శ్రీలక్ష్మీనృసింహస్వామి తిరు కళ్యాణోత్సవములకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**మఠంపల్లి ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)**

మఠంపల్లి మండలంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం,మట్టపల్లి గ్రామంలోని మహా క్షేత్రం నందు శ్రీ స్వామి వారి తిరు కల్యాణ మహోత్సవములు, ది.29.04.2026 నుండి 04.05.2026 వరకు నిర్వహించుటకు గాను ముందస్తు ఏర్పాట్ల పై సంబంధిత శాఖల అధికారులతో సమీకృత కలెక్టరేట్ కార్యాలయ



సముదాయం లోని విసి హాల్ నుండి బుధవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వేబేక్స్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్సవ ఏర్పాట్లపై కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.ఇట్టి కళ్యాణ మహోత్సవమునకు విచ్చేయు వేలాది మంది భక్తులకు ఎటువంటి ఆటంకములు జరగకుండా మిషన్ భగీరథ శాఖ నిరంతరం నీటి సరఫరా చేయాలని, పోలీస్ శాఖ వారిని పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని, వైద్య ఆరోగ్య శాఖ మెడికల్ క్యాంపు మరియు ఒక అంబులెన్స్ సిద్ధముగా ఉంచే విధముగా ఏర్పాటు చెయ్యాలని, ఆర్టీసీ కళ్యాణ మహోత్సవ ములకు అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని, శ్రీవిద్యుత్ శాఖ సరఫరాకు ఆటంకం కలగకుండా నిరంతరం సరఫరా ఉండే విధంగా చూడాలని,మట్టపల్లి గ్రామపంచాయతీ దేవాలయ పరిసర ప్రాంతాలు పారిశుధ్యం చేయుటకు,ఫైర్ సర్వీస్ వారిని ఫైర్ ఇంజన్ స్టాండ్ బై చేయుటకు,సాగర్ సిమెంట్ మరియు నాగార్జున సిమెంట్ వారి సహకారంతో భక్తులకు స్నాక్స్ అందించుట, దేవస్థానం వారు క్యూలైన్స్ ఏర్పాటు మరియు పార్కింగ్ స్థలంలో సీసీ కెమెరా ఏర్పాటు,వృద్ధులకి, దివ్యాంగులకు ఉచిత ఆటో ఏర్పాటు మొదలగునవి పకడ్బందీ ఏర్పాట్లు చేయవలసి నదిగా సూచనలు చేశారు.దేవస్థానం అనువంశిక ధర్మకర్త చెన్నూరు మట్టపల్లి రావు మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు వారి యొక్క సహాయ సహకారాలు సేవా దృక్పథంలో అందించి శ్రీ స్వామివారి తిరు కళ్యాణ మహోత్సవములు విజయవంతం చేయుటకు కోరినారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు,అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి,జడ్పీ సీఈఓ డి శిరీష, ఆర్డిఓ వి.శ్రీనివాసులు,కె.భాస్కర్, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ నల్గొండ, దేవస్థాన అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావు, విజయకుమార్, దేవస్థాన కార్యనిర్వహణాధికారి బి.జ్యోతి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

